## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:284 | శనివారం మే 16, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి



## అడ్వాన్స్‌డ్ వీడియెం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- దేశ అభివృద్ధిలో ఇక ఏపీ కీలక భూమి

పుట్టపర్తి, మే 22:
అధునాతన దేశ అభివృద్ధిలో కీలక భూమిగా మారేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ & ఫ్లైట్ టెస్ట్ సెంటర్, ాణూా ప్రాజెక్టులు, జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ విస్తరణకు శంకుస్థాపన చేశారు.



**దేశం గర్వించేలా. పుట్టపర్తి అభివృద్ధి**



రక్షణ, అంతరిక్ష రంగాల్లో ముఖ్య కేంద్రంగా పుట్టపర్తి రూపుదిద్దుకుంటోంది.

**రాయలసీమ ఇప్పుడు గ్రోత్ జోన్**



ఒకప్పుడు వెనుకబడిన సీమగా ఉన్న రాయలసీమ ఇప్పుడు పురోగతి పథంలో.

**600 కిలోల బంగారం ఉత్పత్తి**



జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో ఇప్పటికే 600 కిలోల బంగారం ఉత్పత్తి.

**ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన**



అడ్వాన్స్‌డ్ వీడియోం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన పూర్తి.

2లో..

# రైతులకు శుభవార్త..

## మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు



2లో..

- దేశ ప్రజలకు చల్లని కబురు చెప్పిన ఐఎండీ
- మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు
- సాధారణం కంటే ఐదు రోజుల ముందే ఎంట్రీ అవకాశం
- వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థకు రుతుపవనాలే జీవనాడి
- ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల ఆందోళన
- జూన్--జులైలో సాధారణ వర్షాలు కురిసే సూచనలు
- ఆగస్టు--సెప్టెంబర్‌లో వర్షపాతంపై ప్రభావం అవకాశం

# ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్

శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేట్ రాష్ట్ర కార్యదర్శి బి.వి రాముడు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) తయారీ కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు. పేజి 2లో ▶



# ప్రధాని మోదీ పిలుపు..
## సుప్రీంకోర్టు పొదుపు చర్యలు



పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు (సోమ, శుక్రవారం) పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. పేజి 2లో ▶

# ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

## మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం
## మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ



# భార్యతో విభేదాలు..
## నాలుగేళ్ల కుమార్తెను బావిలో పడేసిన తండ్రి



కోరుకొండ: తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలంలో దారుణం చోటుచేసుకుంది. భార్యపై కోపంతో కుమార్తెను కడతేర్చాడు ఓ కర్కశ తండ్రి. కోరుకొండ మండలంలోని గాదరాడకు చెందిన రామవరపు రాజు, నీలిమ దంపతుల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్యపై కోపంతో.. తన రెండో కుమార్తె లహరి (4)ని బావిలో పడేసి హత్య చేశాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుకొండ పోలీసులు తెలిపారు. పేజి 2లో ▶

# ఘోరం: ముంబయి మాఫియాలో చేరేందుకు తల్లిని కిరాతకంగా చంపేసి..



రాజాం గ్రామీణం: నవ మాసాలు మోసి అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడే ఆ తల్లిపాలిట శాపంగా మారాడు. 'అలవాట్లు మార్చుకో.. క్రమశిక్షణతో బతుకు.. బాగా చదువుకో..' అని చెప్పిన తల్లి మాటలు ఆ కుమారుడికి రుచించలేదు. పేజి 2లో ▶

# పెట్టుబడుల ఆకర్షణతో యువతకు ఉపాధి అవకాశాలు: శ్రీధర్‌బాబు



సంగారెడ్డి: పెట్టుబడుల ఆకర్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా తోగర్‌పల్లిలో కేజేఎస్ పరిశ్రమకు మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. "పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. జహీరాబాద్‌లో నిమ్జ్ మాన్యుఫ్యాకర్చింగ్ జోన్ కోసం ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాం. యువత నైపుణ్యాలు మెరుగుపర్చి రాష్ట్రాన్ని శక్తిమంతంగా మార్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాం" అని శ్రీధర్‌బాబు వివరించారు.

# భోజ్‌శాల ఆలయం హిందువులదే:

## మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు



2లో..

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్‌ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, పేజి 2లో ▶

# జాతి నిర్మాణంలో 'జుగల్బందీ'లు

ఏడు సంవత్సరాల క్రితం (6 ఆగస్టు 2019) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో నా సహచరులతో పిచ్చాపాటీ చేస్తున్నాను. అంతకు ముందు రోజు పార్లమెంటు, కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన అధికరణ 370ని రద్దు చేయడం గురించి మా సంభాషణ సాగుతోంది. కంప్యూటర్ సైంటిస్ట్ అయిన నా యువమిత్రుడు ఒకరు ఇలా వ్యాఖ్యానించారు: 'ఇప్పుడు మనం చూస్తుంది మోదీ రెండోపాలన ఆరంభం కాదు, అమిత్ షా మొదటి పాలన ప్రారంభం'. భారతదేశపు ఏకైక ముస్లిం మెజారిటీ రాష్ట్రమైన కశ్మీర్ స్థాయిని తగ్గించే పథక రచన, దాని అమలులో ప్రధానపాత్ర వహించింది కొత్త హోం మంత్రి అమిత్ షా అని మరి చెప్పనవసరం లేదు. అధికరణ 370 రద్దు అమిత్ షా పాలన ప్రారంభం అన్న వ్యాఖ్య ఒక అతిశయోక్తే. అయితే షా ఇప్పుడు భారత ప్రభుత్వంలో రెండో అత్యంత శక్తిమంతుడైన నాయకుడు మాత్రమే కాదు, ప్రధానమంత్రి మినహా మరెవరికీ లేని అధికారాలను పూర్తి స్వతంత్రతతో నిర్ణయాత్మకంగా చెలాయిస్తున్న నేత. మోదీ--షా జుగల్బందీ (ఇరువురి మధ్య అత్యంత సమన్వయంతో కూడిన రాజకీయ భాగస్వామ్యాన్ని సూచించే రూపకాలంకారమది) భారతీయ జనతా పార్టీ చరిత్రలోగానీ, స్వతంత్ర భారతదేశ పాలనా చరిత్రలోగానీ ప్రత్యేకమైనదేమీ కాదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ మధ్య భాగస్వామ్యాన్నే చూడండి. అది సార్థకమైనది, ఆదర్శప్రాయమైనది. అయితే వర్తమాన రాజకీయాల తర్కవితర్కాలు ఆ శిఖర సమానులను ప్రత్యర్థులుగా, పరస్పర శత్రువులుగా చిత్రిస్తున్నాయి. నిజానికి వారిరువురూ నిస్వార్థ స్నేహితులు, సన్నిహిత సహచరులు. దేశ విభజన కల్లోలంలో వారిరువురు అధికార స్వార్థాలకు తావివ్వకుండా తమ తమ విధ్యుక్త ధర్మాలను కలసికట్టుగా నిర్వహించి ఉండకపోతే సమైక్య, ప్రజాస్వామిక భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించి వర్ధిల్లేదే కాదు. పటేల్ తన అసాధారణ రాజనీతిజ్ఞత, కార్యదక్షతతో భారతదేశాన్ని భౌగోళికంగా సమైక్యపరిచి, పరిపాలనా వ్యవస్థను ఆధునికీకరించారు. హిందూ మితవాదులను, వామపక్షీయులను నియంత్రించారు. డాక్టర్ అంబేద్కర్ నిర్దేశకత్వంలో ఆరంభమైన రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియకు కాంగ్రెస్ నుంచి పరిపూర్ణ, ఫలప్రదమైన మద్దతు లభించేలా చూశారు. అదే సమయంలో లౌకిక ప్రజాస్వామ్య సమాజంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడంలో జవహర్‌లాల్ నెహ్రూ కీలకపాత్ర వహించారు. సమ్మిళిత పౌరసత్వాన్ని ప్రోత్సహించడం, మైనారిటీలకు సమాన హక్కులు కల్పించడం, జెండర్ సమానత్వాన్ని సమర్థించడం, సకల అంతరాలకు అతీతంగా వయోజన ఓటు హక్కు కల్పించడం మొదలైన ప్రగతిశీల కృషితో ఆసేతు హిమాచలం సమస్త భారతీయులలో భావోద్వేగ సమైక్యతను నిర్మించి పెంపొందించారు. పలు విషయాలలో నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నాయి. అయితే విశాల జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆ విభేదాలను విస్మరించి వారు కలసికట్టుగా కృషి చేశారు. డాక్టర్ అంబేద్కర్, ఇతర నాయకులు, సమర్థులైన సివిల్ సర్వెంట్ల సహాయ సహకారాలు వారికి నిస్వార్థంగా లభించేవి. నవభారత నిర్మాణంలో నెహ్రూ--పటేల్ భాగస్వామ్యం కీలకమైన, నిర్ణయాత్మకమైన పాత్ర వహించిందని చరిత్రకారులు ధ్రువీకరించారు. 1960వ దశకంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన ముఖ్య కార్యదర్శిగా మాజీ దౌత్యవేత్త పి.ఎన్.హక్సర్‌ను నియమించడంతో దేశ పాలనను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన రెండవ భాగస్వామ్యం ప్రభవించింది. ఇందిర కేబినెట్ మంత్రులలో మహాశక్తిమంతుడుగా హక్సర్ అతి కొద్ది కాలంలోనే పరిణమించారు. ఇందిరకు కుడి భుజంగా, ప్రభావశీల సలహాదారుగా ఆయన పేరు పొందారు. ఇందిరాగాంధీకి అజరామర కీర్తిప్రతిష్ఠలు సమకూర్చిన బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం విజయంలో హక్సర్ కీలకపాత్ర నిర్వహించారు. వ్యవసాయం, అంతరిక్ష రంగాలలో ఉత్కృష్టమైన పరిశోధనలను ప్రోత్సహించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని దెబ్బతీసిన ఇందిర ఆర్థిక విధానాల నిర్ణేత కూడా హక్సరే. 1975లో ప్రధాని ఇందిర తన రెండవ కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రాధాన్యమిస్తూ హక్సర్‌ను తొలుత దూరంపెట్టి, ఆ తరువాత పూర్తిగా ఉపేక్షించారు. ఇలా మొదలైన ఇందిర--సంజయ్ భాగస్వామ్యం భారత్ నిరంకుశ పాలనలోకి జారిపోవడానికి కారణమయింది. పౌర స్వేచ్ఛల అణచివేత జరిగింది. పత్రికా స్వాతంత్ర్యం హరించింది. న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి అనుకూలంగా నియంత్రించారు. పౌర, పోలీసు అధికారులు తల్లీతనయులకు పూర్తిగా విధేయులు అవడం అనివార్యమయింది. ఇందిర--హక్సర్ భాగస్వామ్యం వలే ఇందిర--సంజయ్ భాగస్వామ్యం జాతి శ్రేయస్సుకు దోహదం చేసిన సార్థక విజయాలను సాధించలేదు. దేశ పాలనలో తదుపరి ప్రముఖ భాగస్వామ్యం ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌ది. 1991--96 సంవత్సరాల మధ్య ఈ నాయకద్వయం దేశ ఆర్థిక వ్యవస్థను లైసెన్స్--పర్మిట్--కోటా రాజ్ నుంచి విముక్తం చేశారు. దేశ ప్రజల ఆర్థిక, వ్యవస్థాపనా సామర్థ్యాలకు ఊపిరులు పోశారు. పీవీ--మన్మోహన్ భాగస్వామ్యం దేశ ప్రజల పేదరికాన్ని తగ్గించింది. మధ్యతరగతి ప్రజల సమున్నతికి తోడ్పడింది. ప్రపంచంలో దేశ ప్రతిష్ఠను ఇతోధికంగా పెంపొందించింది. పీవీ--మన్మోహన్ అనంతరం అటల్‌బిహారీ వాజపేయి --లాల్‌కృష్ణ ఆద్వాణీ రాజకీయ భాగస్వామ్యం రంగంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు ప్రధాన సవాల్‌దారుగా బీజేపీని నిలబెట్టేందుకు 1980లు, 1990ల్లో ఈ నాయకద్వయం కలిసికట్టుగా కృషిచేసింది. 1998--2004 సంవత్సరాల మధ్య బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు వాజపేయి ప్రధానమంత్రి, ఆద్వాణీ హోం మంత్రి. పీవీ--మన్మోహన్‌ల ఆర్థిక సంస్కరణలను వీరు కొనసాగించారు. ఈ కృషిలో వాజపేయి--ఆద్వాణీకి జస్వంత్‌సింగ్, యశ్వంత్‌సింగ్ మొదలైన సమర్థనేతల సహకారం లభించింది. అయితే బీజేపీ ప్రభుత్వం బహుళ పార్టీల సంకీర్ణం కావడంతో సంఘ్ పరివార్ ఆధిపత్యవాద ధోరణులు పాలనలో ప్రాబల్యం వహించేందుకు ఆస్కారం లేకపోయింది. 2004 సార్వత్రక ఎన్నికలలో బీజేపీ ఓడిపోయింది. దరిమిలా ఒక దశాబ్దం పాటు కాంగ్రెస్ ప్రధాన భాగస్వామిగా సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. ఈ కాలంలో ఇద్దరు వ్యక్తులు మరెవ్వరి కంటే ఎక్కువ అధికారాలను చెలాయించారు. వారిలో ఒకరు ప్రధాని మన్మోహన్‌సింగ్, మరొకరు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ. మన్మోహన్ నిర్దేశకత్వంలో దేశ ఆర్థిక పురోగతి ప్రభావదాయకంగా ముందుకు సాగింది. సోనియా, ఆమె జాతీయ సలహామండలి మార్గదర్శకత్వంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని సమకూర్చేందుకు విలువైన కృషి జరిగింది. 2014 సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం పాలయింది, బీజేపీ అధికారంలోకి వచ్చింది. నరేంద్రమోదీ--అమిత్ షా భాగస్వామ్యం మన రాజకీయాలలో ఏడవ కీలక భాగస్వామ్యం. దేశ పాలన, భారతీయుల వ్యవహారాలలో ఈ ఇరువురు వ్యక్తులు, వారి రాజకీయ భాగస్వామ్యం కీలకపాత్ర వహించడం ప్రారంభమయింది. 2002--14 సంవత్సరాల మధ్య ఈ నాయకద్వయం గుజరాత్ రాజకీయాలలో కలిసికట్టుగా పనిచేశారు. 2014 నుంచి జాతీయ రాజకీయాలనూ నిర్దేశిస్తున్నారు. గత 24 సంవత్సరాలలో వీరిద్దరూ ఒక్కసారి కూడా రాజకీయ అధికారాన్ని కోల్పోలేదు. నిజానికి వారు తమ అధికారాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వస్తున్నారు. తొలుత గుజరాత్‌ను ఏకపార్టీ రాష్ట్రంగా చేశారు. ఆ తరువాత దేశవ్యాప్తంగా బీజేపీ అడుగుజాడలను విస్తరిస్తున్నారు. రాజకీయ దీర్ఘకాలికత, సాఫల్యత పరంగా చూస్తే మోదీ--షా భాగస్వామ్యం ప్రభావవంతమైనది. అయితే ఈ నాయకద్వయం అధికారాన్ని ఎలా సాధించారు, అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేశారు అన్నది అవలోకిస్తే వారి రికార్డు వెలుగు బాటల చరిత్రగా కనిపించదు. అధికార సముపార్జనకు వారు ప్రత్యర్థి పార్టీలను ఆర్థిక ప్రలోభాలు, నిర్బంధాలతో నిట్టనిలువునా చీల్చివేశారు.

# ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు. గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

మొదటి పేజీ తరువాయి

ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ÷ఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ది చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్‌గా తీసుకుని , లబ్ధిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ÷ూష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి



దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు. రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఈ కీలక ప్రాజెక్టుతో మరిన్ని డిఫెన్స్ ప్రాజెక్టులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ ఫోర్జ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీల్‌ఎ÷-లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ద్వారా భారతదేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం చుట్టాం. రూ.686 కోట్లతో 8 సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఒకప్పుడు రాయలసీమ అంటే రతనాల సీమ. ఒకానొక దశలో అనంతపురం ఎడారిగా మారిపోయింది. రాయలసీమ రూపు రేఖలు పూర్తిగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌ది. సీమకు నీళ్లు తీసుకురావాలి, ప్రజల జీవితాలను మార్చాలని ఎన్టీఆర్ సంకల్పించారు. ఆయన శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలహారతి ఇచ్చాం. కేంద్రం సహకారంతో రాయలసీమ రూపు రేఖలు మారబోతున్నాయి. రాయలసీమను మళ్లీ రతనాలసీమ చేసే బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. కడప స్టీల్‌ప్లాంట్ పనులు జూన్‌లో ప్రారంభించి 2028 నాటికి నిర్మాణం పూర్తి చేసి రాయలసీమకు కానుకగా ఇస్తాం. దేశానికి ఏపీ రక్షణకవచంగా నిలబడుతోంది. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్.. ఇప్పుడు జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌లో 600 కిలోలు, వచ్చే ఏడాది 1500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తాం. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ మారబోతోందని సీఎం అన్నారు.

# ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్



మొదటి పేజీ తరువాయి

ఏఎంసీఏ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్, ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ, ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. రూ.15,803 కోట్లతో ఏఎమ్‌సీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. దీంతో 7,500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నారు.

# ముంబయి మాఫియాలో చేరేందుకు తల్లిని కిరాతకంగా చంపేసి..

మొదటి పేజీ తరువాయి

ఆమె పెట్టిన చిన్నపాటి ఆంక్షలకు విసుగు చెంది తన స్నేహితుడితో కలిసి కిరాతకంగా కడతేర్చాడు. సభ్యసమాజం నివ్వెరపోయేలా చేసిన ఈ ఘటన విజయనగరం జిల్లా రాజాం పట్టణ పరిధిలోని డోలపేటలో చోటుచేసుకుంది. చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు తెలిపిన ప్రకారం.. కేసు వివరాలివీ..డోలపేటకు చెందిన ముంజేటి స్పందన (34) ఈనెల 4న హత్యకు గురయ్యారు. ఇంటి పక్కనున్న చెరువులో ఆమె మృతదేహం లభ్యమైంది. అప్పటికే కుమారుడు (16) అదృశ్యమయ్యాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు స్పందన మృతిపై రాజాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి శరీరంపై 16 కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. ప్రధానంగా కుమారుడి అదృశ్యం, ఇంట్లోని బంగారం మాయం కావడంతో అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆ దిశగా దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో కుమారుడే తన స్నేహితుడి (మైనర్) సాయంతో తల్లిని పాశవికంగా హతమార్చినట్లు నిర్ధరణకు వచ్చారు. తల్లి చెప్పిన మంచి మాటలు రుచించకపోవడం, జపాన్ యానిమేషన్ మాఫియా సినిమాల ప్రభావంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తేల్చారు. సుమారు ఐదున్నర తులాల బంగారం తీసుకుని ముంబయి పారిపోవడానికి యత్నించారు. అక్కడికి వెళ్లి మాఫియాలో చేరాలనే లక్ష్యంతో ఇద్దరు మైనర్లు ఈ హత్యకు పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను తిరుపతిలో అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

# రైతులకు శుభవార్త..

మొదటి పేజీ తరువాయి

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న దేశ ప్రజలకు వాతావరణ విభాగం చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

# ప్రధాని మోదీ పిలుపు.. సుప్రీంకోర్టు పొదుపు చర్యలు

మొదటి పేజీ తరువాయి

కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్‌ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది.

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

# భోజ్‌శాల ఆలయం హిందువులదే:

మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా కొనసాగుతున్న మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్‌శాల/కమల్ మౌలా (ఐష్ఘ్రుతీ దీష్ట్రశీయంష్ఘ్రుశ్రీఖ =శీఎ) ఆలయ వివాదంలో అక్కడి హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ వివాదాస్పద స్థలం ఆలయానికే చెందుతుందని ఇందౌర్ ద్విసభ్య ధర్మాసనం హిందూ పిటిషనర్లకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ ఆలయాన్ని పురావస్తుశాఖ అధీనంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ ఆలయంలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుచేసుకోవచ్చని కేంద్రానికి సూచించింది. ఈ ప్రదేశంలో ఎన్నోఏళ్ల పాటు దైవ ఆరాధన కొనసాగినట్లు భారత పురావస్తు శాఖ(ఏఎస్ఐ) చేసిన సర్వేలో తేలిందని ధర్మాసనం పేర్కొంది. పారమార వంశానికి చెందిన రాజా భోజ్‌తో సంబంధం ఉన్న సంస్కృత విద్యాకేంద్రంగా ఇది ఉండేదని పలు చారిత్రక సాహిత్యాలు రుజువు చేస్తున్నాయని పేర్కొంది. మసీదుకు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని ధర్మాసనం ముస్లిం వర్గాలకు సూచించింది. ఇందౌర్ ధర్మాసనం తీర్పు నేపథ్యంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. భోజ్‌శాల ఆలయ వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. భోజ్‌శాలలోని మధ్యయుగం నాటి పవిత్రస్థలాన్ని హిందువులు వాగ్దేవి (సరస్వతి) దేవాలయంగా భావిస్తారు. ముస్లింలు దాన్ని కమల్ మౌలా మసీదుగా వ్యవహరిస్తుంటారు. 2003 ఏఎస్ఐ (ఛూూ×) ఒప్పందం ప్రకారం, హిందువులు మంగళవారాల్లో, ముస్లింలు శుక్రవారాల్లో ప్రార్థనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ ప్రదేశంలో ఆరాధన కోసం ప్రత్యేక హక్కులు కోరుతూ హిందూ వర్గం ఈ ఒప్పందాన్ని హైకోర్టులో సవాలు చేసింది. ఆలయ స్థలం మసీదుకు చెందిందని ముస్లిం వర్గాలు వాదించాయి. దీంతో ఈ ప్రాంతంలో 2024లో 98 రోజుల పాటు పురావస్తు శాఖ సర్వే నిర్వహించి 2024 జులై 15న కోర్టుకు నివేదిక సమర్పించింది. దీనిపై మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ బెంచ్ నేడు విచారణ జరిపింది.

# నన్ను సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీకి లేదు : కోలేటి భవాని శంకర్.

- సతీష్ రెడ్డి కారుపై జగన్మోహన్ రెడ్డి ఫోటో ఎందుకు..?
- వ్యక్తిగత అభిమానం వేరు...పార్టీ వేరు.. అనే విషయం తెలియదా...?
- రేగా కాంతారావు స్పందన కోసం ఎదురు చూస్తున్నా...!

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి,మే 15.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలానికి చెందిన రాజకీయ సీనియర్ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయిన కోలేటి భవాని శంకర్ ను గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లుగా బి ఆర్ స్ పార్టీ మండల అడహక్ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అంశానికి సంబంధించి కోలేటి భవాని శంకర్ పత్రికా ముఖంగా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రస్థాయి కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిలు మాత్రమే ఉన్నారని.. మండల, జిల్లా స్థాయి కమిటీలు మరియు అనుబంధ సంఘాల కమిటీలు రద్దు అయినట్లుగా పార్టీ అధిష్టానం ప్రకటించారన్నారు. పినపాక మండల అడహక్ కమిటీ అని ప్రస్తావిస్తూ ప్రెస్ నోట్ జారీ చేసి నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారని అడహక్ కమిటీ ఎప్పుడు వేసినారు ఒకవేళ కమిటీ వేస్తే అది అధిష్టానముద్ర ఆమోదం లోకి వచ్చిన తర్వాతే అమల్లోకి వస్తుంది అని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు 40 సంవత్సరాల జన్మదిన వేడుకలలో అన్ని పార్టీలలో ఉన్న తుమ్మల అభిమాన సంఘం నుండి కలసి ఆ వేడుకలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఒకవేళ అది తప్పు అయితే పగడాల సతీష్ రెడ్డి కారుపై వైయస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మ పెట్టుకొని ఎందుకు తిరుగుతున్నారు. ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజున వేడుకలు ఎందుకు నిర్వహిస్తున్నారు మీరు చేసే తప్పు కాదా..? అని సూటిగా ప్రశ్నించారు. ఈ విషయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గుర్తించాలని కోరారు.తుమ్మల కాంగ్రెస్ పార్టీలోకి పోయినప్పుడు నేను బిఆర్ఎస్ పార్టీలోనే రేగా వెన్నంటి పనిచేసిన నాయకుడినని నన్ను పార్టీలో కొనసాగించడం లేదా తొలగించడం పై తుది నిర్ణయం రేగాదే అని, నన్ను సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీకి లేదని తెలిపారు.పార్టీ వేరు.. వ్యక్తిగత అభిమానం వేరు.. సతీష్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. నా నుండి స్వార్థ రాజకీయాలకు తావు లేదు అని నేను కాంగ్రెస్ పార్టీకి పోయే సమస్య లేదని స్పష్టం చేశారు.రేగా కాంతారావు నుండి స్పందన కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాభివృద్ధికి నిదులిప్పించాలని కలెక్టర్ కు వినతిపత్రాలు అందజేసిన సర్పంచ్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధిమే 15**



గంభీరావుపేట గ్రామాభివృద్ధికి నిదులిప్పించాలని జిల్లా కలెక్టర్ ను శుక్రవారం కలెక్టరేట్లో స్వయంగా కలిసి సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ వినతిపత్రాలు అందజేశారుకలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలకు వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ఆసక్తితో కొత్తగా బోర్లు మోటార్లు ఏర్పాటు చేయాలని అవసరమైన ప్రదేశాలలో ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించేందుకు అనుమతులు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్యలైన తాగునీటి సౌకర్యం, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరమ్మత్తు పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, గంభీరావుపేట గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామానికి మరిన్ని నిధులు కేటాయించాలని కలెక్టర్ ను ప్రత్యేకంగా కోరారు

# మణుగూరు బీసీ కులాల జేఏసీ కార్యాలయం పునఃప్రారంభం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 15.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మణుగూరులో బీసీ కులాల జేఏసీ కార్యాచరణకు మరింత బలం చేకూరేలా కీలక కార్యక్రమశీ నిర్వహించబడింది. మణుగూరులోని శ్రీశ్రీ నగర్ బోర్డు ఎదురుగా ఏర్పాటు చేసిన బీసీ కులాల జేఏసీ పినపాక నియోజకవర్గ కార్యాలయాన్ని పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి సంఘటిత శక్తి అవసరమని అభిప్రాయపడ్డారు. మణుగూరు మండల బీసీ జేఏసీ నాయకులు పొదిల వీరబాబు మాట్లాడుతూ స్థానిక స్థాయిలో బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాలయం వేదికగా పనిచేస్తుందని, సామాజిక న్యాయం కోసం ప్రతి బీసీ కుటుంబం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉందని రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో బీసీలు బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొని జేఏసీ కార్యాలయం ప్రారంభాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు కలిసి కార్యాలయ బోర్డును ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయం కీలక వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవి , బొడ్డు చంద్రమౌళి, చారి, కుమారస్వామి, తౌడం శ్రీనివాస్, సదానందం ,రంగు ఆంజనేయులు,మహిళా నాయకులు సౌజన్య, చింతపాటి విజయలక్ష్మి, స్వరూప నజీమా, బెక్కం జయమ్మ బోల్లు.నర్సమ్మ ముసలమ్మ కుమారి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన నరేష్ గారిని హుజూర్నగర్ యాదవ సంఘం అధ్యక్షులు జక్కులమల్లయ్య మున్సిపల్ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్యగారి ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించినారు

**జన సముద్రం న్యూస్ మే 16 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్**







ఈరోజు మన హుజూర్నగర్ ఎస్సైగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నరేష్ గారికి హుజూర్నగర్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు మరియు మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ అయిన జక్కుల మల్లయ్య గారు మరియు యాదవ సంఘం ముఖ్యులు హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జక్కుల శంభయ్య గారు,ప్రముఖ ఉపాధ్యాయులు జక్కుల జయ రామ్ గారు, టిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ కార్మిక శాఖ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ గారు మరియు నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు, నలమాద జగన్ గారు, పండగ కోరివి వీరయ్య గారు , గొల్లగోపు కిరణ్ గారు హుజూర్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ న్యాయవిభాగ అధ్యక్షులు జక్కుల నవీన్ గారు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్సై గారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# వరి ధాన్యం నిల్వ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15, 2026:**





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని, ధాన్యం దెబ్బతినకుండా నిల్వ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు.అనంతరం జన్నారం మండలం మొర్రిగూడ, జన్నారం లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం గోదామును మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించి గోదాము నిర్వాహకులు, అధికారులకు పలు సూచనలు చేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామంలో గల సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం వేసవి సెలవులు అయినందున వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో గల ధాన్యం గోదామును లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడంతో అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15, 2026:**

రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. చంద్రయ్య, జిల్లా కార్మిక శాఖ అధికారి, నోడల్ అధికారి దుర్గం క్రాంతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, ఈ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలతో సభ్యత నమోదు చేసుకొని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అందించే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- జ్ఞాన సంపదను పెంపొందించే గ్రంథాలయాలను బలోపేతం చేయడం సంతోషకరం
- గ్రంథాలయానికి తన వంతు సహాయంగా బుక్కులను అందజేసిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్:-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా కేవలం మౌలిక వసతుల కల్పనే కాకుండా, జ్ఞాన సంపదను పెంపొందించే గ్రంథాలయాలను బలోపేతం చేయడం సంతోషకరం. 'గ్రంథాలయమే మీ స్వర్గం' అనే నినాదంతో యువత,విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.గ్రామంలో విద్యా వ్యాప్తికి,చదువుకునే వాతావరణాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి అని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలియజేయడం జరిగింది.తన వంతు సహాయంగా గ్రంధాలయానికి బుక్కులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,సోమ శివ కుమార్,నెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,గ్రామ పెద్దలు చేంగల శ్రీరామ్,రమణ రావు,గ్రంథాలయ ఆఫీసర్ రాజ్యలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రొడ్డ శ్రీనివాస్,లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 15.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లారీ ఆఫీస్ సమీపంలో డి ఐ 600 మ్ మ్ పైప్‌లైన్ డైవర్షన్ పనులు చేపడుతున్న నేపథ్యంలో నేడు పినపాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు నేడు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు.ఉదయం సమయంలో నీటి సరఫరాపై ఆధారపడే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవకుండా ఉండాలని,సిబ్బంది మరమ్మతు పనులను వేగంగా కొనసాగిస్తున్నారని, సమస్య పరిష్కారమైన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ పనుల కారణంగా పినపాక, కరకగూడెం, అల్లపల్లి, గుండాల మండలాలకు నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకొని సహకరించాలని సంబంధిత అధికారులు కోరారు.

# ఆపదలో ఆర్థికసాయం అందించిన టెన్త్ క్లాస్మేట్స్

**జనసముద్రం న్యూస్ మే 15: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఎరుకల కుటుంబానికి చెందిన కూరాకుల రేణు మంగళవారం మృతిచెందిన తల్లి రాములమ్మ జ్ఞాపకాలను మరువకముందే గురువారం తండ్రి మల్లయ్య ను రోజుల వ్యవదిలో తల్లిదండ్రులను కోల్పోయి శోకసంద్రంలో మునిగాడు.తమ తోటి క్లాస్మేట్ రేణు ఆపదను తెలుసుకున్న డిండిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్య మిత్రులు శుక్రవారం రేణు తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి,22000/- రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరిగింది.

# పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి సమాజాన్ని వెలిగించండి::

•జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.15.

మహబూబాబాద్ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో శుక్రవారం ఐదవ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ




చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి సమాజాన్ని వెలిగించండి అని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని సంపాదించాలని మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో, గ్రంథాలయ పాఠకులకు కావలసిన వసతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పాఠకులు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు, సమాజ అభివృద్ధి కి విద్య ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, సీనియర్ పాఠకుడు టీవీ రామనర్సయ్య, డిఎస్ఓ అప్పారావు , ఏ సి జి, మందుల శ్రీరాములు, ఏ ఎస్ సి సంతోష్, ముక్క లక్ష్మణరావు, నరసింగ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ గ్రంథపాలకులు, జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్ ,భూలక్ష్మి, యాదమ్మ బాబా , పుస్తక ప్రియులు , పాఠకులు , విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం 'ధర్మవాణి' కార్యక్రమం నిర్వహణ

•సహాయ కమిషనర్ రామాల సునీత తెలిపారు

ఎల్కతుర్తి మే 15 (జనసముద్రం)

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలో ప్రజలు, భక్తులు మరియు శాఖకు సంబంధించిన అర్చకులు, ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా "ధర్మవాణి" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సహాయ కమిషనర్ రామాల సునీత తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి సోమవారం, అనగా 18-05-2026 నుండి సహాయ కమిషనర్ కార్యాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ నందు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సహాయ కమిషనర్ స్వయంగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దేవాలయాలకు సంబంధించిన పరిపాలనా సమస్యలు, అర్చకుల సేవా అంశాలు, ఉద్యోగస్తుల ఇబ్బందులు, భక్తుల ఫిర్యాదులు, సూచనలు మరియు ఇతర



సమస్యలను ఈ ధర్మవాణి కార్యక్రమం ద్వారా నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ప్రజలు, భక్తులు మరియు శాఖకు చెందిన అర్చక, ఇతర ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల ముందుంచాలని కోరారు. శాఖ ప్రజలకు మరింత చేరువ కావడం, సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం, దేవాలయ పరిపాలనలో పారదర్శకత పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సహాయ కమిషనర్ రామాల సునీత తెలిపారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే నెపంతోతెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులను ఖండించండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15

మహబూబాబాద్ మండలంలోతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న యాదవ్ప్రభుత్వ తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల లో భాగంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేత తెలంగాణ మలిదశ తొలి దశ ఉద్యమకారులకు పెన్షన్స్ సౌకర్యం 25000 రూపాయలు మరియు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ



ప్రశంసాపత్రాలు, రైలు , బస్సు పాసులు, మరియు ఆరోగ్య భీమా కల్పిస్తానని అట్టి హామీని నెరవేర్చాలని, ఉద్యమకారులు శాంతియుతంగా గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తుంటే తీవ్రవాదుల కంటే హీనంగా ఉద్యమకారులను అరెస్టు చేయడం ఎంతవరకు సబవని వారు అన్నారు. జూన్ రెండు లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చకుంటే ఉద్యమకారుల ఉద్యమాన్ని తీవ్రతరం చేసి అక్కులను సాధించుకునే దిశగా ముందుకెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకపక్క ఉద్యమకారులు ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలను పోషించుకోలేని స్థాయిలో తీవ్ర దుర్భర జీవితాలు అనుభవిస్తూ రోగాల బారినపడి అనేక మంది ఉద్యమకారులు మరణిస్తుంటే ప్రభుత్వానికి పట్టదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల పట్ల కాలయాపన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎంతకైనా తెగించి తీరుతామని వారు అన్నారు. జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులను ఆదుకోవాల్సిన అవసరం రేవంత్ ప్రభుత్వం పై ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంల వీరబోయిన నరేష్ యాదవ్ తేజ వినయ్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న యాదవ్

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు,

• మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15, 2026:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు శ్రీ సన్నాహక, శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు, జూన్ 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సందర్శన, జూలై 24వ తేదీన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, 31వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ నిర్వహించడం జరుగుతుందని. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు



ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారం ప్రక్రియ తరువాత అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల సౌకర్యం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736-250501 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో సక్రమంగా నిల్వ చేయాలి,

•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15, 2026 :

రైతుల వద్ద నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో సక్రమంగా నిల్వ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లో గల ధాన్యం నిల్వ కొరకు గోదాముగా మార్చిన రాజరాజేశ్వరి డిఫాల్టర్ రైస్ మిల్లును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని





కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించబడిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో గోదాములకు తరలించబడిన వరి ధాన్యాన్ని సక్రమంగా నిల్వ చేయాలని తెలిపారు. గోదాముల వద్ద తేమ శాతం తెలిపే పరికరం, వేయింగ్ మిషన్ , విద్యుత్తు సరఫరా తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గోదాములకు కేటాయించబడిన లారీలలోని వరి ధాన్యాన్ని వేచి ఉంచకుండా త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని, తదనగుణంగా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని సబ్బెపల్లిలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతులతో మాట్లాడి కొనుగోలు చేసిన మొక్కజొన్నను తరలించేందుకు పడుతున్న ఇబ్బందిని తెలుసుకుని, లారీల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెనువెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15, 2026: మంచిర్యాల

జిల్లాలో డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, అధికారులతో కలిసి డెంగ్యూ నివారణపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నిర్మూలన కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎండాకాలం నుండి వర్షాకాలం ప్రారంభమయ్యే సమయంలో వాతావరణంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, జికా వ్యాధులు వ్యాపిస్తాయని, పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. డెంగ్యూ జ్వరము ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము అకస్మాత్తుగా వస్తుందని, కళ్ళలో నొప్పి, శరీరంపై చిన్నపాటి



దద్దుర్లు కనిపిస్తాయని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్ష చేయించుకోవడానికి రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో తెలంగాణ డయాగ్నొస్టిక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా టెస్ట్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. దోమల నివారణలో భాగంగా వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో చెత్తా చెదారం తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తగు చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు . ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్లుగా ఇవ్వనటువంటి రిటైర్డ్ ఉద్యోగస్తుల డబ్బులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి

•సిపిఐ .మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్.......

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగస్తుల బెనిఫిట్స్ తక్షణ చెల్లించాలని ధర్నా నిర్వహించి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి . అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు రావాల్సిన డబ్బులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని జిల్లాలో 450 మంది రిటైర్డ్ ఉద్యోగస్తులు రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా కూడా బెనిఫిట్స్ రాక రాష్ట్రంలో 26 మంది పెన్షనర్లు మృతి చెందడం జరిగిందన్నారు రెండేళ్లుగా ఇవ్వవలసిన 16 వేల కోట్ల రూపాయలు ఇవ్వకుండా కాలయాపన చేయడం ఎంతవరకు



సరైనదో ఆలోచించాలి న్నారు ఒక్కొక్క రిటైర్ అయినటువంటి వాళ్ళకు 40 నుంచి 60 లక్షల రూపాయలు రావాల్సి ఉన్న డబ్బులు రాక వారి బతుకులు ఆగమవడమే కాకుండా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు సుదీర్ఘకాలంగా పనిచేసిన దాచుకున్న డబ్బులు కూడా అవసరాలకు రాకపోవడంతో ప్రతి రిటైర్డ్ ఉద్యోగులో ఆ బాధ కనిపిస్తుంది అన్నారు జిపిఎఫ్. లీవ్ ఎన్ క్యాష్మెంట్ కమ్యూటేషన్ బకాయిలు పెండింగ్ లేకుండా తక్షణమే 100 రోజుల ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారంగా తక్షణమే రిటైర్డ్ ఉద్యోగాలు డబ్బులను చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు అందరికి కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మద్దతుగా రిటైర్డ్ ఉద్యోగుల ప్రతినిధులు వచ్చి రిటైర్డ్ ఉద్యోగస్తుల కోసం పోరాటం చేస్తున్నందుకు సిపిఐ పార్టీ వారికి ధన్యవాదాలు చెప్పినవారు మైస నాగయ్య గుడిశాల పాపయ్య విజయ్ కుమార్ వెంకటయ్య ధన్యవాదాలు తెలిపిన. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 18వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్...చింతకుంట్ల వెంకన్న.. నర్రా శ్రావణ్..వెలుగు శ్రావణ్..లింగ్యా నాయక్..వంకాయలపాటి చిరంజీవి..జలగం ప్రవీణ్..కేదాశ రమేష్.. మంద శంకర్...తండా శ్రీనాథ్ మేక వీరన్న రవిచంద్రబోస్.. కురాకుల పాల్ గాదం శ్యాం ప్రసాద్.అల్లివేణు మంద రవి.రాగం మల్లయ్య.వెంకటేశ్వర్లు. ఉస్మాన్. రఫీ లక్ష్మీ నరసమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఐ ఆర్ పేరుతో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారు మీడియా సమావేశంలో పేర్కొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లిప్రతినిధి మే 16

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ప్రధానంగా ఆయన మాట్లాడుతూ..ఎస్ఐఆర్ పేరుతో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారంటూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. ఎస్ఐఆర్ పేరుతో కూకట్పల్లి నియోజకవర్గంలో ఓట్లను తొలగిస్తున్నారు అని. బూతు లెవెల్ స్థాయిలో తనిఖీలు చేపట్టి ఓట్ల పై నిర్ణయం తీసుకోవాల్సిన అధికారులు, క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే ఓట్లను తొలగిస్తున్నారు అని అన్నారు...ఇప్పటి వరకు ఫతే నగర్ డివిజన్ లో 351



నుండి 366 నంబర్ బూతులలోని గౌతం నగర్, మాధవి నగర్, నాగార్జున కాలనీ, శోభన కాలనీ, పైప్ లైన్ రోడ్ లలో ఓట్లను తొలగించారు అని వివరించారు. సుమారు 40 వేల ఓట్లను తొలగించారు...అని చెప్పారు. ఇందుకు సంబంధించి ఆధారాలతో సహా జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసాము...అనిక్షేత్ర స్థాయి పరిశీలన లేకుండా ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదు ...అని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేటీఆర్ కు మూడు నెలల ముందు ఏసీబీ కోర్టు నోటీసులు మరియుప్రజా సమస్యలపై ప్రశ్నించే కేటీఆర్ ని తట్టుకోలేక నోటీసులు ఇచ్చారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు భయపడరు అని అన్నారు...వారుప్రజల తరపున పోరాడుతారు ప్రజా సమస్యలను వెలికి తీస్తారు అని అన్నారు. బడే బాయ్ చోటే బాయ్ ఒక్కటేనని మరోసారి తెలంగాణ ప్రజలకు అర్థమైంది అని రాబోయే ఎన్నికల్లో ప్రజలు రెండు పార్టీలకు గుణపాఠం చెప్తారు అనే భయంతోనే ఓట్లు తొలగిస్తున్నారు అని ఈ సందర్భంగా వివరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

•గొడవర్తి.విద్యాసాగర్ , పారేపల్లి. రామారావు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే15,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఈరోజు మనెల్లి.ఆనందరావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు 41,000/- రూపాయలు చెక్కుని కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు



గొడవర్తి.విద్యా సాగర్ చేతుల మీదుగా పంపిణి చెయ్యటం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి. రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గంట్లయ్య , మాజీ ఎంపిటిసి సభ్యులు బాజీ, గణపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు నగేష్ , సుబ్రహ్మణ్యం , చిన్నబాబు , మడకం వెంకటేశ్వరరావు, వీరబాబు, చంద్రం, సరికొప్పుల.వినోద్, ఈడ్పుగంటి .మనోహర్ చౌదరి, రామారావు,గంగరాజు, మనోజ్, నూతంగి రాజు, జనసేన పార్టీ అధ్యక్షులు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్ సిబ్బంది, మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జగిలంతో విస్తృత తనిఖీలు నిర్వహించిన

**●మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ రామ్ చరణ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ తిరుపతి రావు పర్యవేక్షణలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించారు.మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జగిలంతో





కూడిన జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది సహకారంతో టౌన్ పోలీసులు పట్టిపాక రోడ్డులోని క్రాంతి ట్రాన్స్‌పోర్ట్, నవత ట్రాన్స్‌పోర్ట్, ఎస్ఆర్ఎంటీ ట్రాన్స్‌పోర్ట్ కేంద్రాలతో పాటు ఆర్టీసీ బస్ స్టాండ్ పార్సిల్ కార్యాలయం, ఎన్టీఆర్ స్టేడియం రోడ్డులో ఉన్న అమెజాన్, డెలివరీ నౌ, ఫ్లిప్‌కార్ట్ పార్సిల్ కార్యాలయాలలో టౌన్ ఎస్.ఐ రామ్ చరణ్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అనుమానాస్పద పార్సిళ్లు, సరుకులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ మాదక ద్రవ్యాల రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ పేర్కొన్నారు.

# బస్సును ఢీకొన్న కారు బైక్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 15**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంసముద్రలింగపూర్ శివారులో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ వెళు న్న ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ బస్సును ఓ కారు, బైక్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఇద్దరు వ్యక్తులకు గాయాలు కాగా ద్విచక్రవాహనదారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# నీటి సమస్యను పరిష్కరించిన మడురు సర్పంచ్ దివ్య లింగ గౌడ్



**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే 15, మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం మడూరు గ్రామంలో 7వ వార్డులో నీటి సమస్య ఉన్నది అని తెలుసుకున్న సర్పంచ్ దివ్య లింగ గౌడ్ బోరు బావిలో కొత్త మోటర్ బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మాకు న్యాయం చేసి రక్షణ కల్పించండి మహాప్రభో

**మొగల్తూరు మే 15 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన దొంగ శ్రీను (43) తండ్రి వెంకట నరసయ్య అను నేను బైక్ మెకానిక్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. గురువారం ఉదయం పదిన్నర గంటల సమయంలో బైక్ రిపేర్ స్పేర్ పార్టుల నిమితం పెనుగొండ వెళ్లగా అతని చూసి నా తండ్రి అయిన దొంగ వెంకట నరసయ్య, నా సోదరుడు దొంగ ప్రసాద్, దొంగ శ్రీఏడుకొండలు, దొంగ కృష్ణ మరి కొందరితో కలిసి నా షాప్ లో పనిచేస్తున్న కార్మికులను బెదిరించి మరియు షాప్ కు బైక్ రిపేర్ నిమిత్తం వచ్చిన వినియోగదారులపై దాడి చేసి గాయపరచగా వారు నరసాపురం ప్రభుత్వాసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ ప్రకారం నా పేరు మీద



ఉన్న షాపులోకి ప్రవేశించి షాపులో ఉన్న నగదు లక్ష రూపాయలు మరియు మూడు కాసులు నల్లపూసల తాడు దొంగలించి షాప్ కు వారు తెచ్చుకున్న తాళం వేసారు. ఈ ఘటన జరుగుతుండగా మా షాపులో పనిచేస్తున్న కార్మికుడు నాకు ఫోన్ చేసి సమాచారం అందించడంతో నేను ప్రభుత్వ నెంబర్ అయిన 112 కు ఫోన్ చేసి ఈ ఘటనపై సమాచారం అందించగా స్పందించిన అధికారులు మొగల్తూరు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం మొగల్తూరు పోలీసు వారు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. నేను వస్తూ వస్తూ నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి తదుపరి మొగల్తూరు పోలీస్ స్టేషన్కు వెళ్లి లిఖితపూర్వకంగా మొగల్తూరు ఎస్సై వాసు కు కంప్లైంట్ రూపంలో స్పందించిన మొగల్తూరు ఎస్సై ఘటనా స్థలానికి కానిస్టేబుల్ను పంపించి మా షాపు ఓపెన్ చేయించి అందులో ఉన్న ఇంటి తాళాలు ఇప్పించారు. వారు వెళ్ళిన అనంతరం మా తండ్రి మా సోదరుడు మరల షాప్ కు తాళం వేసియున్నారు. మెకానిక్ వృత్తిని నమ్ముకుని పని చేసుకుని జీవనం సాగిస్తున్న నాకు న్యాయం చేయాలని ముత్యాలపల్లి గ్రామానికి చెందిన దొంగ శ్రీను కోరుతున్నాడు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15, 2026:**

నిరుపేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా



అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల వేగవంతానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పెండింగులో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఆలస్యానికి గల కారణాలపై లబ్ధిదారులతో మాట్లాడి ఆయా ఇండ్ల నిర్మాణాలు చేస్తున్న గుత్తేదారులను పిలిపించి త్వరగా పూర్తి



చేయాలని సూచించారు. డివిజన్ లో పర్యటించి నెలకొన్న సమస్యల వివరాలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామంలో కనబోయిన లింగస్వామి తల్లి కనబోయిన అండమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న దేవసోత్ తిరుమల్ నాయక్ మృతురాలి దహన సంస్కారాలకు రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంపల్లి సర్పంచ్ ఏర్పుల మనోహర నాగరాజు యాదవ్,నాయకులు కనబోయిన రాములు,దేవసోత్ కాశీరాం,ఇస్లావత్ మల్లేష్,ఏర్పుల నర్సింహా తథితరులు పాల్గొన్నారు.

# నరసాపురం టిడిపి కార్యాలయంలో నెరవేదిక

**నరసాపురం మే 15 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేదిక ద్వారా నియోజకవర్గ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తల నుండి ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రోడ్లు, డ్రైనేజీలు తదితర స్థానిక సమస్యలపై వినతులు, ఫిర్యాదులు స్వీకరించబడినాయి. అందిన ప్రతి సమస్యను సవివరంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో



చర్చించి తక్షణ పరిష్కారానికి చర్యలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు



వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు డా. శిరిగినీడి రాజ్యలక్ష్మి, నీటి సంఘం అధ్యక్షులు పెదపాటి శాంతరాజు, మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా సన్మానించిన బండి రమేష్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 16**

కూకట్పల్లి నియోజకవర్గం టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే ఇచ్చి శాలువాతో మంత్రిని రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ ని అభినందించారు. కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులను ఉపయోగించి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మంత్రి కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంగారెడ్డిలో మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రంపై విమర్శలు -- రైతులు, విద్యార్థుల అంశాలపై స్పందన.

మంత్రి శ్రీధర్ బాబు సంగారెడ్డిలో నిర్మలా జగ్గారెడ్డి నివాసంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్ కూడా పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలను రూ.3 పెంచడం ప్రజలపై భారంగా మారిందని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం ధరల పెంపు చేపట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లేనని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

బెంగాల్, తమిళనాడులో ఎన్నికల చివరి దశకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవని అధికార వర్గాలు చెప్పి, ఇప్పుడు పెంపు చేయడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన సమయంలో కేంద్రం ప్రజలకు ఎప్పుడైనా ఉపశమనం కల్పించిందా అని బీజేపీని ప్రశ్నించారు.



“ఇప్పుడు రూ.3 పెంచి, ఇంకా ధరలు పెరిగే సంకేతాలు ఇస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరల పై అదనపు భారం మోపి పేదల , సామాన్య ప్రజల నడ్డి విరచడమే బీజేపీ అసలు స్వరూపం” అని వ్యాఖ్యానించారు. గత 12 ఏళ్లలో అంతర్జాతీయంగా చమురు ధరలు అత్యల్ప స్థాయికి చేరినా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం కల్పించలేదని విమర్శించారు.

రాజకీయ అంశాలపై స్పందిస్తూ, ప్రజలను విభజించడం, ప్రజల మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకంగా జీవించాలని రాహుల్ గాంధీ కోరుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు విజ్ఞానవంతులని, బీజేపీ కుట్రపూరిత రాజకీయాలను అంగీకరించరని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికే కట్టుబడి



ఉందని స్పష్టం చేసిన మంత్రి, రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులందరూ సమిష్టిగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సక్రమంగా వినియోగిస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశంపై మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి భారీగా ధాన్యం మార్కెట్‌కు వచ్చిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి రెండు రోజులకు ఒకసారి ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహిస్తున్నారని, చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు.

# భర్తీకి నోచుకోని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 15,2026:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా రెండున్నర సంవత్సరాలు కావస్తున్న మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను నియమించకపోవడంతో, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాల అభివృద్ధి కుంటుపడుతుంది, మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల శాసనసభ్యులుగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గడ్డం వినోద్, ప్రాతినిధ్యం వహిస్తున్నారు, కాబట్టి వెంటనే గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే విద్య రంగ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదో దానిని మంచిర్యాల జిల్లాలో అమలుపరచాలని నిరుద్యోగ యువత, మేధావులు, కోరుతున్నారు

## ఎల్కతుర్తిలో రైతులకు వ్యవసాయ నిపుణుల మార్గదర్శనం
## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన




ఎల్కతుర్తి మే 15,(జనసముద్రం)

హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని శు క్రవారం నిర్వహించారు.వరంగల్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ యు నాగభూషణం , డాక్టర్ రాయనేని శ్రీనివాస్, .ఇందులో భాగంగా రైతులు మేలైన వంగడాలను సాగు చేసి మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.భూసారం దెబ్బ తినకుండా ఉండేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడితే జరిగే నష్టాన్ని అనర్థాలను వివరించారు .రైతులు ఎరువుల వినియోగాన్ని తగ్గించుకొని పెట్టుబడి తగ్గించుకోవాలని కోరారు.అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి శ్రీ రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలు,పప్పుదినుసులు,నూనె గింజల వంటి పంటలను సాగు చేసి మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.అలాగే ఎల్కతుర్తి ఏ ఈ ఓ ఏం.పున్నంచందర్ మాట్లాడుతూ రైతులు వేసవిలోతు దుక్కులు చేసుకొని నేల సారాన్నీ కాపాడుకోవాలని, అలాగే నీటి నిల్వ సామర్థ్యం పెంచుకోవచ్చని అలాగే పచ్చిరొట్ట ఎరువులు సాగుచేసి నేలసారం, ఆరోగ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజి ఆయిల్ ఫెడ్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి శంకర్ మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలను పొందచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ జి. ప్రభావతి, ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజు మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు
## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి..నిమ్మల మనోహర్

ఎల్కతుర్తి మే 15 ,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల ఉద్యమ నాయకుల అరెస్ట్ వల్ల ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో మా హక్కుల కోసం ఉద్యమాలు చేస్తున్నటువంటి సందర్భంలో శు క్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమంలో ముందస్తుగా మండల నాయకుల నుండి మొదలుకొని రాష్ట్ర ఉద్యమ నాయకులు నాయకురానులను అరెస్టు చేయడం వల్ల ఉద్య మాన్ని ఆపలేరు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండు వరకు ఉద్యమకారుల విషయంలో ఎలాంటి ప్రకటన చేయకుండా ఉంటే తెలంగాణ ఉద్యమకారు లు అసెంబ్లీ గడీలనే బద్దలు కొట్టి అవసరమైతే సీఎం ఇంటిముందు తెలంగాణ




ఉద్యమకారులు, ఉద్యమ కారిణులు, భిక్షాటన కార్యక్రమాన్ని చేపడతామని ఆయన డిమాండ్ చేశారు, కమిటీ వేసి ఇప్పటివరకు చాలా రోజులైనా తెలంగాణ ఉద్యమకారుల విషయములో ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయం

## ఇంధన ధరలు తగ్గించకపోతే ఉద్యమాలు: కాంగ్రెస్ హెచ్చరిక
## కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకుడు బొల్లెపోగు రమేష్ బాబు విమర్శలు




ఎల్కతుర్తి మే 15(జనసముద్రం)

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొల్లెపోగు రమేష్ బాబు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇంధన ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.ప్రజలపై ఆర్థిక భారం మోపుతూ కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకూ పెరుగుతున్న ఇంధన ధరలతో రవాణా ఖర్చులు అధికమై, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడుతోందన్నారు.రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ప్రజల సమస్యలు కనిపించడం లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిపోయి, పన్నుల రూపంలో ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు.ఇంధనంపై విధిస్తున్న అధిక ఎక్సైజ్ సుంకాల వల్లే పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరుగుతున్నాయని పేర్కొన్నారు.వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కంటే ఆదాయ వనరులపైనే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టడం బాధాకరమన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రజల కొనుగోలు శక్తి పెరగాల్సి ఉండగా, ధరల భారం వల్ల ప్రజలు ఆర్థికంగా కుంగిపోతున్నారని రమేష్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇంధన ధరలను నియంత్రించాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మహానాడు' లక్ష్యంగా నెల్లూరులో టీడీపీ నేతల కీలక భేటీ..
## హాజరైన జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకట రాజు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మే 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోయే వార్షిక పండుగ “మహానాడు” విజయవంతమే లక్ష్యంగా నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం కీలక భేటీ జరిగింది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల నూతన జోనల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి జిల్లాకు విచ్చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు బీదా రవిచంద్ర యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మహానాడు నిర్వహణ, ఉమ్మడి జిల్లాల నుంచి క్యాడర్‌ను తరలించడం, మరియు రూట్ మ్యాప్‌పై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ...

పార్టీకి అత్యంత కీలకమైన మహానాడును ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలి.ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ క్షేత్రస్థాయి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.

“పార్టీ కోసం ప్రజల కోసం మరింత శక్తివంతంగా ముందుకు సాగుతాం“ అని, అధినాయకత్వం అప్పగించిన ఈ నూతన బాధ్యతను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తానని మద్దిపాటి వెంకట రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యుద్ధ సంక్షోభాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలి:-నాదెండ్ల మనోహర్

జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా
ఏలూరు, మే, 15:-

ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా ఇందన వనరుల వినియోగంలో పొదుపు పాటించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో శుక్రవారం పాత్రికేయులతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఇంధన
అవసరాలలో 90 శాతం మేర ఇతర దేశాల నుండి దిగుమతుల మీద మన దేశం ఆధారపడి ఉందన్నారు.

గల్ఫ్ ప్రాంతంలో గత మూడు నెలలుగా కొనసాగుతున్న యుద్ధవాతావరణ నేపథ్యంలో ప్రధాని పిలువు మేరకు ప్రజలు బాధ్యత కలిగిన పౌరులుగా ఇంధన వనరులను పొదుపుగా వినియోగించాలని, ప్రజా రవాణాకు మరింత అనుకూలంగా అదనంగా మరిన్ని ఆర్టీసీ సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. యుద్ధ వాతావరణ పరిస్థితులలో పెరిగిన పెట్రోల్, డీజిల్ చార్జీలను ఇప్పటివరకు ప్రజలకు భారం



కాకుండా ఆయిల్ కంపెనీలే భరించాయన్నారు. తప్పని పరిస్థితులలో పెట్రోల్ పై 3 రూపాయలు, డీజిల్ పై 3 రూపాయలు పెంచారన్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కు ఎటువంటి కొరతా లేదని, సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించుకుని సమస్య పెద్దది కాకుండా అందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గ
సహచరులతో ఇదే అంశంపై విస్తృతంగా చర్చించారని, పెరిగిన ఆయిల్ ధరల ప్రభావం వివిధ రంగాలపై పడి ప్రజలకు భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

రబీ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి 50 శాతం బకాయిలను చెల్లించిందని, మిగిలిన బకాయిలను ఈనెలాఖరులోగా చెల్లించడం జరుగుతుందని మంత్రి మనోహర్ తెలియజేసారు.

కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఎమ్మెల్యే లు చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రిబాలరాజు, ఏపియస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, డిసి యంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న ), రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ,
తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి
## కూలీల ఇబ్బందులను తొలగించాలి.. కర్రె లక్ష్మణ్ డిమాండ్

ఎల్కతుర్తి మే 15.(జనసముద్రం)

దేశవ్యాప్తంగా గత 20 సంవత్సరాలుగా గ్రామీణ పేదల కొనుగోలు శక్తిని ఎంతో కొంత పెంచినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రూపుమాపే ప్రయత్నంలో భాగంగా కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నదని, వచ్చే ఈ కొత్త చట్టం పేదలకు ఉపాధిని దూరం చేసేది గానే ఉండబోతుందని భారతీయఖేత్ మజ్దూర్ యూనియన్ బి కె ఎం యు ( తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ) హనుమకొండ జిల్లా నాయకత్వం అభిప్రాయపడింది.దశాబ్దాలుగా పేదలు చేసిన పోరాటం లో భాగంగా, వామపక్ష పార్టీల సహకారంతో వచ్చినటువంటి ఈ విప్లవాత్మకమైన చట్టాన్ని ఎప్పుడెప్పుడు రద్దు చేద్దామా అని అదను కోసం చూస్తున్న బిజెపి తను మూడోసారి అధికారంలోకి రాగానే చట్టాన్ని తొలగించడానికి తద్వారా పేదలకు ఉపశమనంగా ఉన్నటువంటి అవకాశాన్ని ఊడదీయడానికే పూనుకున్నదని, ఇది అత్యంత హేయమైన చర్య అని సంఘం జిల్లా అధ్యక్షులు మునిగొండ బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజం,ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్ లు అన్నారు. ఎల్కతుర్తి మండలం లోని



దామెర, చింతలపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంఘం స్థానిక భాద్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరుతెన్నులను కూలీల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు ఎర్రటి ఎండలో చేస్తున్న పనికి సరైన కూలీ గిట్టడం లేదని, పనిచేసే చోట నీడ, మంచినీటి వసతులు అసలే లేక అల్లాడుతున్నామని సంఘ నాయకులకు తెలియజేశారు.ప్రభుత్వం చెప్పిన దినకూలి రూ. 362 ఎక్కడ కూలీలకు దక్కడం లేదని, ఏ గ్రామంలోనూ 300 రూపాయలకు మించి దిన కూలి పడనందున కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదని కూలీలు వాపోయారు.సమ్మర్ అలావెన్సులతోపాటు ఇతర అలవెన్సు కూలీలకు దక్కడం లేదని ఈ సందర్భంగా సంఘం నాయకుల దృష్టికి వచ్చింది.పని అడిగిన కూలీలకు అందుబాటులో పనులు లేవని చెబుతున్నారని ఈ సందర్భంగా నాయకులకు కూలీలు తెలియజేశారు.

ఈ పరిస్థితులలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించడమే కాకుండా, మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత సీజన్ లో జరుగుతున్న పనుల్లో కూలీలకు కలుగుతున్న అసౌకర్యాలను పరిష్కరించాలని, సమ్మర్ అలవెన్సులు కలుపుకొని కనీస వేతనం అమలయ్యేలా చూడాలని అధికారులను డిమాండ్ చేశారు.ఉపాధి హామీ సమస్యలపై గ్రామీణ పేదలని సమీకరించి రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి ఊటుకూరు రాములు, సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, నాయకులు తండ మొండయ్య తదితరులతోపాటు కూలీలు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదం
## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలు

ఎల్కతుర్తి మే 15 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఆర్టీసీ బస్సు టూ వీలర్‌ను ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

ప్రమాదంలో ఎల్కతుర్తి ఎమ్మార్వో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న వెంకటేష్‌కు గాయాలు కాగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు
సమాచారం.గాయపడిన వారిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.స్థానికుల వివరాల ప్రకారం మూలమలుపు వద్ద అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు టూ వీలర్‌ను ఢీకొట్టినట్లు



తెలుస్తోంది.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి స్థానికులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



## ఏలూరు లో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన :-ట్రాఫిక్ సి.ఐ

మే 15,ఏలూరు జిల్లా (జనసముద్రం)

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు డీఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ గారి యొక్క ఆదేశాలపై ఏలూరు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ఈ ప్రత్యేక అవగాహన సదస్సులో ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మణరావు గారు మాట్లాడుతూ రహదారి భద్రత -ప్రాణ రక్షణ: ట్రాక్టర్ డ్రైవర్లకు పోలీసుల దిశానిర్దేశం చేసినారు.

ఏలూరు పట్టణ ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించడం లో భాగంగా, ఏలూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మణ్ రావు పోలీస్ డార్మెటరీ నందు ఇటుక బట్టీల ట్రాక్టర్ డ్రైవర్ల తో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

పట్టణంలో భారీ వాహనాల ప్రవేశంపై నియంత్రణ. ఏలూరు పట్టణ ప్రజల సౌక ర్యార్థం మరియు ట్రాఫి క్ రద్దీని నివారిం చడానికి ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ట్రాక్టర్లు, లారీలు వంటి భారీ వాహనాల ప్రవేశాన్ని నిషేధించడం జరిగింది. ఈ సమయంలో డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని స్పష్టం



చేశారు.

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షత గాత్రులను కాపాడేందుకు ముందుకు వచ్చే వారికి పూర్తి రక్షణ ఉంటుంది అనిప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‘ మొదటి గంట లోపు బాధితులను ఆసుపత్రి కి చేర్చే వారి వివరాల ను పోలీసులకు అందించవలసిన అవసరంలేదని.అలాగేసహాయం చేసిన వారికి ప్రభుత్వం ద్వారా గుడ్ సమ్మర్టన్ పథకం ద్వారా ప్రోత్సాహక బహుమ తులు కూడా అందజేయబడతాయి అని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి పి.ఎం ఆర్.హెచ్.ఐ ద్వారా రూ. 1,50,000/-వరకు ఉచిత వైద్య సదుపాయం అంద జేయబడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకుని క్షతగాత్రుల ప్రాణాలు కాపాడాలని సూచించారు.

ఒక మనిషి ప్రాణాన్ని కాపాడటం అంటే, ఆ వ్యక్తిపై ఆధారపడిన కుటుంబం మొత్తానికి అండగా నిలవడ మేనని గుర్తుచేశారు.

అతివేగం ప్రమాదకరం. ట్రాక్టర్ డ్రైవర్లు ముఖ్యంగా ఇరుకైన రోడ్లపై పరిమిత వేగంతో ప్రయాణించాలి.

రహదారి నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి.

ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి అతివేగంగా లేదా అజాగ్రత్తగా వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రహదారి నిబంధనలు పాటించడం అంటే మన ప్రాణాలను మనం రక్షించు కోవడమే. క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ ద్వారానే సురక్షిత ప్రయాణం సాధ్యం అని ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ రావు డ్రైవర్లకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీధర్ గారు,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఇటుక బట్టీల ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# జొన్నవాడ లో వైభవంగా రథోత్సవం

- అమ్మవారికి శ్రీకాళహస్తి సారె సమర్పించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- రథోత్సవం లో పాల్గొన్న కోవూరు శాసన సభ్యులు
- ప్రజలందరిపై అమ్మవారి దయ మెండుగా ఉండాలని కోరారు..



**నెల్లూరు, మే 15 , జిల్లా ప్రతినిధి**

నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం మండలం జోన్నవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షి తాయి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.


అందులో బాగంగా శుక్రవారం నిర్వహించిన రథోత్సవం లో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ని ప్రముఖ పుణ్య క్షేత్ర మైన శ్రీ జ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరాలయం నుండి అక్కడి మర్యాదలతో వచ్చిన శాశ్వత సారే ను ప్రత్యేకంగా స్వామి వార్ల కు అందజేశారు...ఆలయ చైర్మన్ తిరుమూరి అశోక్ రెడ్డి, వేద పండితులు ,పాలకమండలి సభ్యులు మేళతాళ లతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి శ్రీకాళహస్తి నుండి వచ్చిన దేవస్థానం పాలకమండలి సభ్యులు , వేద పండితులకు ఇతర అధికారులకు వారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా రథోత్సవం లో ఎమ్మెల్యే భక్తులతో కలసి పాల్గోన్నారు.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారి కృపా కటాక్షాలు అందరికి కలగాలని కోరుతున్నామన్నారు... ప్రజలందరిపై అమ్మవారి దయ మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు , కూటమినాయకులు,దేవాలయ అధికారులు పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం అత్యంత కోలాహలంగా సాగింది.

**వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కార్యాలయం,**
**కోవూరు శాసన సభ్యులు,**
**నెల్లూరు.**

# వెండి నంది వాహనంపై విహరిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి



**నెల్లూరు, మే 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని జొన్నవాడ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రము గా పేరుగాంచిన శ్రీ మల్లికార్జున సమేత కామాక్షి తాయి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 8వ రోజు స్వామి అమ్మవార్లు వెండి నంది సేవ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామి అమ్మవాళ్లను మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పుష్పాలతో శోభాయ మానంగా అలంకరించి గ్రామోత్సవానికి ముస్తాబు చేశారు. గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్ల లను తిలకించేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చైర్మన్ అశోక్ రెడ్డి,ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులు కీలుకుప్ప.శ్రీనివాస్ యాదవ్ జొన్నలగడ్డ.వరలక్ష్మి.టిడిపి నాయకులు జొన్నలగడ్డ. శివప్రసాద్ నాయుడు కందికట్టు పెంచలయ్య ఎప్పటికప్పుడుపర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమానికి సిఐ మాతంగి. శ్రీనివాసరావు ఎస్ఐ సంతోష్ రెడ్డిలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీ సీఎం బాటలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

**నెల్లూరు, మే 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి**




ఇంధన పొదుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు తమ కాన్వాయ్ లో కార్ల సంఖ్య తగ్గించే పొదుపు చర్యలు చేపట్టడంతో అదే బాటలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పయనిస్తున్నారు. నెల్లూరు రూరల్ లో దాదాపు 17 కోట్ల రూపాయల వ్యయంతో ఈరోజు 168 పనులకు శంకుస్థాపన సందర్భంగా కోటంరెడ్డి తన ఎస్కార్ట్ తో పాటు కాన్వాయ్ ను రద్దు చేసి ఎలక్ట్రికల్ బైక్ లో ప్రధాన శంకుస్థాపన జరిగే గాదం రోశయ్య నగర్ కు చేరుకొన్నారు. కొత్తూరు పరిధిలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. నెల్లూరు జిల్లా ప్రజా ప్రతినిధులు కూడా కోటంరెడ్డి బాటలో పయనించాలని పలువురు కోరుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు కనుగుణంగా పొదుపు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రెడ్డిగూడెంలో విజయవంతంగా టిబి ముక్త భారత్ ఉచిత వైద్య శిబిరం





**రెడ్డి గూడెం . మే 15: జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెంలో ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం పెట్టారు. ప్రజలతో మమేకమైన ప్రజల సేవకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి.

ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న టీబీ ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజల సేవకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొని ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత బాధపడటంకంటే ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అందరి ప్రశంసలు అందుకుంది. వైద్య పరీక్షల కోసం వచ్చిన మహిళలు, వృద్ధులు, రైతులు, యువతతో నాగేశ్వర రెడ్డి మమేకమై వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా శిబిరంలో ఏర్పాటు చేసిన టీబీ.పరీక్షల విభాగం, డిజిటల్ ఎక్స్‌రే కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారో స్వయంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

ఈ శిబిరంలోటీబీ. పరీక్షలతో పాటు బీపీ, షుగర్, హీమోగ్లోబిన్ తదితర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సేవలను వినియోగించుకున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యండ

ముందస్తు పరీక్షలే సంపూర్ణ రక్షణ" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అగస్త్య షోరూం ప్రారంభం పార్టీలకు అతీతంగా పాల్గొన్న రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, రైతులు, షోరూమ్ నిర్వాహకులు కుటుంబ సభ్యులు, కంపెనీ ప్రతినిధులు







**నెల్లూరు, మే 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు రూరల్ పరిధిలోని బివి నగర్ సప్తగిరి కాలనీ సమీపంలో అగస్త్య ఆగ్రోస్ అధీకృత సోలిస్ ట్రాక్టర్ డీలర్‌షిప్ నూతన షోరూం శుక్రవారం ప్రారంభోత్సవకార్యక్రమంఘనంగానిర్వహించబడింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి డివిజన్ కార్పొరేటర్ విజయభాస్కర రెడ్డి ,,పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రెడ్డి తో పాటు డీలర్ యనమల నాగార్జున రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో ఆధునిక యంత్రాల వినియోగం ఎంతో అవసరమని పేర్కొన్నారు

రైతులకు నాణ్యమైన ట్రాక్టర్లు మరియు వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉండటం ద్వారా వ్యవసాయంమరింతలాభదాయకంగా మారుతుందని తెలిపారు

సోలిస్ ట్రాక్టర్లు రైతుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన పనితీరును అందిస్తాయని ఆయన తెలియజేశారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి.. ఘనంగా అన్నసమారాధన .

**జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా**
**మే 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల మొదటిరోజు స్వామి వారికి పంచామృతాలు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం మూడవరోజు స్వామి వారి అనుగ్రహం కోసం ఆలయంలో శాస్త్రోక్తంగా హోమ క్రతువును భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.

జన్మదిన వేడుకల ముగింపు పర్వంలో భాగంగా శు క్రవారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదానానికి గుండుగొలనుకుంట గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని వసతులను పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ ఉత్సవాలను, అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు సమిష్టిగా శ్రమించి అత్యంత విజయవంతం చేశారు.

# కుడుముల గౌతమ్ రెడ్డి జ్ఞాపకార్ధం వెల్వడం మెయిన్ సెంటర్ చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ.

**మైలవరం మే 15: జనసముద్రం న్యూస్**
**ప్రతినిధి:( జి అశోక్)**





ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని వేల్వాడం చేసుకున్నాడు చేసుకోలేదు తీసుకొని గ్రామంలో శుక్రవారం నాడు మజ్జిగ పంపిణీ జరిగింది

దాతలు: సరస్వతి సేవా ఫౌండేషన్ చైర్మన్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి (యుఎస్ఎ)

ముఖ్య అతిధి గా పాల్గొని మజ్జిగ పంపిణీ గావించిన వెల్వడం గ్రామ రెవెన్యూ అధికారి (వి.ఆర్.ఓ.) షేక్ కరీముల్లా మైలవరం మండలం వెల్వడం శ్రీమతి లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద ఈ రోజు (ది 15-05-2026 శుక్రవారం) శ్రీ కుడుముల గౌతమ్ రెడ్డి జ్ఞాపకార్థం ఉదయం 10గంటల నుండి సుమారు 1000 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు.

ముఖ్య అతిధి గా వెల్వడం గ్రామ రెవెన్యూ అధికారి (వి.ఆర్.ఓ.) కరీముల్లా పాల్గొని మజ్జిగ పంపిణీ గావించి చలివేంద్రం నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సంఘాన్ని అలాగే ఈ రోజు మజ్జిగ పంపిణీకి సహకరిస్తున్న దాతలను అభినందించారు.

ఈ కార్యక్రమములో గోపాలం మాస్టారు, పల్లబోతుల రామ కృష్ణ, దావులూరి గణేష్ పాల్గొని మజ్జిగ పంపిణీ గావించారు.

ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్‌గూడూరు నాగిరెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీ కి సహకరించినందుకు కుడుముల అనిల్ కుమార్ రెడ్డి (యు ఎస్ ఎ)గూడూరు నాగిరెడ్డి అభినందించారు. గ్రామస్తులు, ప్రయాణీకులు, బైక్ ల మీద వెళ్లేవారు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించేవారు మజ్జిగ తాగి దాహార్తి తీర్చుకొన్నారు.

(గూడూరు నాగిరెడ్డి) పూర్వపు విద్యార్థి సంఘం ప్రతినిధి లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్.

# కుందుర్పి లో కుందుర్పమ్మా జాతర మహోత్సవాలు

**కుందుర్పి మే, 15,జనసముద్రం న్యూస్:**



భక్తులు కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా విరిజల్లే మహా కల్పవల్లి శ్రీ కుందరపమ్మ అమ్మవారికి జాతర మహోత్సవాలను రానున్న జూన్ నెల 1 నుంచి 4 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు ఆ గ్రామస్తులు పేర్కొన్నారు.

గురువారం కుందుర్పి గ్రామం ఆలయంలో అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతర మహోత్సవాలు మూడేళ్లకు ఒకసారి లేదా 5 ఏళ్లకు ఒకసారి ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ముందుగా కుందరపొమ్మ ఆలయంలో గణపతి పూజతో జాతర మహోత్సవాలు ప్రారంభమవుతుంది. జూన్ 1 కొండ పైన వెలిసిన ఒకటి పక్కన ఒకటి అనుసంధానంగా వెలిసిన అక్క చెల్లి జంట కో లునులో గంగపూజ, పూజతో జాతరకు ప్రారంభానికి గ్రామ పెద్దలు శ్రీకారం చుట్టుతారు.

జూన్ 2, న మంగళవారం కుందుర్పమ్మ దేవత మూర్తికి మహిళల వచ్చే తల పైన ఎత్తుకొని జ్యోతులు ప్రదక్షిణ 3,న బుధవారం అమ్మవారికి బణాల దానం కార్యక్రమంను, 4న గ్రామంలో శాంతి చేకూరాలని పోతుల రాజుల ఆధ్వర్యంలో పాతప్ప దేవాలయం ముందు గావు కార్యక్రమం నిర్వహిస్తారు. కుందుర్పి గ్రామంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ కుందుర్పమ్మా జాతర మాస్తవాలను తిలి కించడానికి భక్తులు విరివిరిగా అమ్మ ఆదిశక్తి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్త,ఏ, సత్యనారాయణ శాస్త్రి మాజీ గ్రామ సర్పంచ్,కె, మారుతీశ్వరి గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రజలకు భక్తులకు పిలుపునిచ్చారు. కుందుర్పమ్మా జాయర నిర్వయ కోసం గ్రామస్తులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమలినేని సురేంద్రబాబు ను తమ జాతరకు సహాయం చేయాలని అభ్యర్థించారు.


అడిగిన వెంటనే ఆమిలినేని సురేంద్రబాబు 3,00,000 లక్షలు సహాయం విరాళం ప్రకటించి ఉదార దాతృత్వమును చాటుకున్నారు. ఆయనకు పెద్దలు హర్షించి కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల క్రితం జరిగిన జాతర కన్నా ఈసారి మరింత భారీ పెద్ద ఎత్తున కుందుర్పమ్మా జాతరను వైభవ పేతంగా నిర్వహించేలాగ్రామస్తులు సంకల్పంతో తల పెట్టారు. ఇప్పటికీ భక్తులు ఈ జాతర మహోత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు అన్ని సిద్ధం చేసుకుని ప్రయత్నంలో నిమగ్నమైనారు అని తెలుస్తోంది. వేసవికాలం దుష్ట జాతర మహోత్సవాలు సందర్భంగా నేటి కటకట కాకుండా సుమారు 12వేల మంది ప్రజలకు తాగునీటి సౌకర్యం తీర్చడానికి నీటి ట్యాంకులను ద్వారా నీటి దాహార్తిని తీర్చాలని ప్రత్యేక అధికారులు గ్రామస్తులు ఇటీవల నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు చర్చించి, నీటి దాహర్తి తీర్చడానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# లక్ష ఎకరాల భూమి ని రాజంపేట నియోజకవర్గం లో పేద ప్రజలకు పంచుతాం- తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాలాబాద్ లో ప్రజాదర్బార్







**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్, మే 15:**

ఒంటిమిట్ట మండల పరిధిలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సాలాబాద్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు భారీగా హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాగునీరు, తాగునీరు, భూముల సమస్యలు, పశువుల దొడ్లు, రోడ్లు, పింఛన్లు, సచివాలయ సేవలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జీపర్యవేక్షణలోనిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలుగుదేశం పార్టీ రాజంపేటనియోజకవర్గంఇన్‌చార్జిజగన్మోహన్‌రాజు.. ఒంటిమిట్టకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా మండల ప్రజల సాగు, తాగునీటి అవసరాలను తీర్చే దిశగా గతంలోనే కీలక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆ పథకానికి మరమ్మతుల కోసం రూ.13 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

వైసీపీ పాలనలో గ్రామాల్లో ఫ్యాక్షన్ సంస్కృతి పెరిగిందని ఆరోపించిన ఆయన.. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే రాజకీయాలకు ముగింపు పలుకుతామని హెచ్చరించారు.

రాజంపేట నియోజకవర్గ పరిధిలో లక్ష ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేసే అవకాశం ఉందని, అయితే కొందరు పెద్దలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ భూముల పరిరక్షణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సుమారు 30 వేల పేద కుటుంబాలకు భూములు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేదల భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

గ్రామాల్లో పేదల భూములు, ప్రభుత్వ స్థలాలతో పాటు పశువుల దొడ్లను కూడా ఆక్రమించే స్వభావం వైసీపీ నాయకులదేనని ఆరోపించారు. పేద ప్రజల హక్కులను కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని, ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు, పశువుల దొడ్లు, సామూహిక స్థలాలను పరిరక్షించి నిజమైన అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మండల తహసీల్దార్ దామోదరరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే వేదికగా ప్రజాదర్బార్ నిలుస్తోందని వివరించారు.


జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో భూములు దోచుకోవడం, దాచుకోవడమే ప్రధాన లక్ష్యంగా మారిందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమంపై దృష్టి పెట్టిందన్నారు. సాలాబాద్ పంచాయతీ పరిధిలో రూ.65 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ చ సాలా బాద్ పంచాయతీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాజంపేట టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ప్రజలు కూటమి అభ్యర్థులను అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల పట్ల ఆకర్షితులై సాలాబాగు గ్రామానికి చెందిన దాదాపు 25 కుటుంబాలు వైకాపా పార్టీ సభ్యులు జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో పార్టీ కండువా చేసుకొని తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు

కార్యక్రమంలో మండల తహసీల్దార్ దామోదరరెడ్డి, ఎంపీడీవో సుజాత, ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, ఎంపీపీ ప్రతినిధి సాలా బాద్ బుజ్జి ,ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు,ఆలూరు వెంకటసుబ్బయ్య, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, ఎంపీటీసీ సుంకేసులకేసుల భాష. శివారెడ్డి, రాచగుడిపల్లి రమణ, ప్రతాప్, గొల్లపల్లి మల్లి, సుబ్బారెడ్డి, జలగం బాలకృష్ణ, రోశయ్య, లక్ష్మీరెడ్డి, చౌడయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, మౌలాలి, పంచాయతీ కార్యదర్శి జానకి, డాక్టర్ భావనరెడ్డి, టీటీడీ నాయకులు, సాలాబాద్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాలాబాద్‌లో పశువుల దొడ్డి మరమ్మతులపై ఉద్రిక్తత

**- రెవెన్యూ, పోలీసుల సమక్షంలో పనులు ..**
**- వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తున్నదని టీడీపీ నేతల ఆరోపణ**





INDIA NON JUDICIAL
Government of Andhra Pradesh
e-Stamp

| | |
|---|---|
| Certificate No. | IN-AP68574864782102Y |
| Certificate Issued Date | 26 Feb 2026 10:17 AM |
| Account Reference | NEWIMPACC (CR)/ apgnetr10/ AP CDP/ AP KPD/appanseku |
| DDO Code | 27002308001 O/o IG-R |
| Unique Doc. Reference | SUBIN-APAPGNETR1019082653041557Y |
| Purchased by | RAMUNI DEVASTANAM SALABAD PATURU VONTIMITTA |
| Description of Document | Article 6 Agreement |
| Property Description | Not Applicable |
| Consideration Price (Rs.) | 0 (Zero) |
| First Party | RAMUNI DEVASTANAM SALABAD PATURU VONTIMITTA |
| Second Party | Not Applicable |
| Paid By (For Whom) | RAMUNI DEVASTANAM SALABAD PATURU VONTIMITTA |
| Stamp Duty Amount(Rs.) | 100 (One Hundred only) |

గ్రామస్తుల సమ్మతి/ ఒప్పంద పత్రం

తేది: 21.02.2026 రెండు వేల ఇరవై ఆరవ సంవత్సరం ఫిబ్రవరి నెల ఇరవై ఒకటవ తేదిన
గ్రామం : సాలాబాద్ పాతూరు గ్రామం. ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా.
విషయం : గ్రామ దేవస్థాన పశువుల దొడ్డి (గ్రామకంఠం సర్వేనెం.833 ) పునరుద్ధరణ మరియు గోడల నిర్మాణంగురించి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం.

ఈ క్రింద సంతకాలు చేసిన సాలాబాద్ పాతూరు గ్రామ రైతులకు మరియు గ్రామస్తులకు తెలియజేయునది ఏమనగా : మన గ్రామ దేవస్థానానికి చెందిన పశువుల దొడ్డి (గ్రామకంఠం సర్వేనెం.833 స్థలం) గత కొన్ని సంవత్సరాలుగా గోడలు కూలిపోయి పాడైపోవడం వల్ల, మన గ్రామ రైతులకు పశువులను ఉంచుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉంది. కావున, అందరి సౌకర్యార్థం ఈక్రింది వివరాల ప్రకారం పునరుద్ధరణ పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నాము.

స్థలం వివరాలు :-
విస్తీర్ణం : పొడవు 28 అడుగులు, వెడల్పు 27 అడుగులు. చతుస్సీమలు (హద్దులు):-
తూర్పు : రోడ్డు
పడమర : తిప్పన వెంకట నరసారెడ్డి స్థలం
ఉత్తరం : తుమ్మలపెంట సుబ్బన్న స్థలం
దక్షిణం : మట్టా వెంకటసుబ్బయ్య స్థలం

తీర్మానాలు :-
1) పైన పేర్కొన్న కొలతలు గల స్థలంలో పాత రాతి గోడల స్థానంలో, తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి సిమెంటు దిమ్మెలతో (బ్లాక్స్) కొత్త గోడలు నిర్మించాలని మేమందరం నిర్ణయించుకున్నాము.
2) ఈ పశువుల దొడ్డి ద్వారా వచ్చే ఏదైనా ఆదాయం కేవలం మన గ్రామ దేవస్థానానికి మాత్రమే చెందుతుంది. ఈ ఆదాయాన్ని గ్రామంలోని ఇతర ఏ ఖర్చులకు వాడకూడదని, [illegible] అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని మేమందరం ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నాము.

Statutory Alert:
1. The authenticity of this Stamp certificate should be verified at 'www.shcilestamp.com' or using e-Stamp Mobile App of Stock Holding. Any discrepancy in the details on this Certificate and as available on the website / Mobile App renders it invalid.
2. The onus of checking the legitimacy is on the users of the certificate.
3. In case of any discrepancy please inform the Competent Authority.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 15:**

ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామంలో శుక్రవారం పశువుల దొడ్డి మరమ్మతుల వ్యవహారం రాజకీయ ఉద్రిక్తతలకు దారితీసింది. గ్రామంలోని దిగువ ఊరిలో రామాలయానికి సంబంధించిన పశువుల దొడ్డి గత 30 సంవత్సరాలుగా

కొనసాగుతుండగా, కాలక్రమేణా అది పూర్తిగా పాడైపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ సహకారంతో ఇటీవల మరమ్మతుల పనులు చేపట్టారు.

అయితే ఈ పనులను ఓర్చుకోలేక వైసీపీ నాయకులు రాజకీయ వివాదానికి తెరలేపారని టీడీపీ నాయకులు ఆరోపించారు. మరమ్మతుల విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, టీడీపీ నాయకులపై దాడి జరిగి కొందరు గాయపడి ఆస్పత్రిపాలయ్యారు.

అనంతరం పరస్పర ఆరోపణలతో పోలీసు కేసులు నమోదయ్యాయి.

ఇదిలా ఉండగా, ఇటీవల వైసీపీ నాయకులు పశువుల దొడ్డిని కూల్చివేశారని ఆరోపిస్తూ, గ్రామ పెద్దలు మరియు టీడీపీ నాయకులు మరోసారి మరమ్మతుల పనులు చేపట్టారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు కుట్ర రాజకీయాలకు పాల్పడుతూ మహిళలను ముందుకు పంపి ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారని టీడీపీ వర్గాలు విమర్శించాయి.

సమాచారం అందుకున్న మండల తహసీల్దార్ దామోదర్ రెడ్డి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తదితర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పశువుల దొడ్డి పాతదేనని, దానికి సంబంధించిన ఆధారాలను రెవెన్యూ మరియు పోలీసు అధికారులకు గ్రామస్తులు చూపించగా, అధికారులు పరిశీలించి మరమ్మతుల పనులను కొనసాగించేందుకు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల సమక్షంలో మరమ్మతుల పనులు పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జి, వెంకట కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉదయ్‌తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాలికలు మనో ధైర్యంతో ముందుకు సాగాలి




**పుల్లలచెరువు, మే 16 జనసముద్రం న్యూస్.**

పుల్లలచెరువు మండలంలోని పెద్ద పి ఆర్సీ తండా అంగన్‌వాడి కేంద్రంలో కిషోర వికాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ కె వి సుబ్బమ్మ మాట్లాడుతూ సమాజంలో బాలికలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బాలికల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, భద్రత, నాయకత్వ లక్షణాల పెంపుదల లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు. ప్రతి బాలికకు జీవించే హక్కుతో పాటు తన భావాలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచే అవకాశం ఉండాలని అన్నారు. కిషోర వికాసం వంటి కార్యక్రమాలు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని తెలిపారు. అలాగే యుక్త దశలో బాలికలు ఎదుర్కొనే శారీరక, మానసిక, సామాజిక సవాళ్లపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. విద్యతో పాటు ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చిన్న వయస్సులోనే సరైన మార్గదర్శకం లభిస్తే బాలికలు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అభిప్రాయపడ్డారు. హోమియోపతి వైద్యుడు డాక్టర్ డి యాకోబు మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. యుక్త వయసులో వచ్చే మార్పులను భయపడకుండా అర్థం చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. మానసిక ధైర్యం, సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో ముందుకు సాగితే జీవితంలో మంచి అవకాశాలు సాధించవచ్చన్నారు. బాలికల హక్కులు, విద్య ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణ, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు రాజేశ్వరి, శంకరి బాయి, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# పట్లవీడు లో జరిగిన జనగణన సర్వే కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 15 ;**

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన కార్యక్రమం శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో జరిగింది. పట్లవీడు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ చెన్నకేశవులు గ్రామంలోని ఇంటింటికీ తిరిగి జనగణన సర్వే చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సహకరించి వారి వివరాలు అందించి సహకరించారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

## సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**మార్కాపురం, మే 15 (జనసముద్రం న్యూస్)**

పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం మార్కాపురంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పూల సుబ్బయ్య భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, సిపిఐ సీనియర్ నాయకులు అదే నాసరయ్య, షేక్ ఖాసిం తదితర సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఖర్చులు అధికమై, అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలు తగ్గించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, మే 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

శుక్రవారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్ తో కలిసి కలెక్టర్ ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఉద్యోగుల సమస్యలను ఆలకించిన కలెక్టర్ పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన శాఖల అధికారులను ఆదేశించారు.

అలాగే ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, సంఘాల నేతలు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రీవెన్స్ డే లో ఉద్యోగులు తెలిపిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎం అండ్ హెచ్ఓ సుజాత, ఆర్టీసీ ఆర్ఎం షమీమ్ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట హైస్కూల్లో కిచెన్ షెడ్ ను పరిశీలించిన సబ్ కలెక్టర్



**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, మే15:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని జడ్పీ హై స్కూల్ ఒంటిమిట్ట నందు నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ షెడ్ ను రాజంపేట సబ్ కలెక్టర్ భావన శుక్రవారం పరిశీలించారు. నిర్మాణాన్ని పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంఈఓ-2 డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రవీంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

# మండాది క్రీస్తు లూథరన్ దేవాలయంలో ఘనంగా జరిగిన ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 15;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో గల మండాది ప్యారిస్ క్రీస్తు లూథరన్ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం సంఘ కాపరి పాస్టర్ రెవరెండ్ అరుమళ్ళ సుధాకర్, సువార్త మల ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాస్టర్ రెవరెండ్ ఆళ్ళముడి జేమ్స్ పాల్గొని దైవ సందేశాన్ని అందజేశారు. మందిరం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు దేవుని మందిరంలో సంపూర్ణ సంతోషం సమాధానం ప్రేమ విశ్రాంతి దొరుకుతుందని ఉన్నారు. ప్రతి ఒక్కరు ఏసుప్రభువు వారు చూపిన మార్గంలో నడవాలని యేసుక్రీస్తు పాపాన్ని ద్వేషించాడని పాపిని ప్రేమించాడని అందరూ ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి జీవించాలని దేవుడు ఆశీర్వాదాలు అందరికీ మెండుగా కలగాలని ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొంతమంది పాస్టర్స్ పాల్గొని దయ సందేశాలు అందజేశారు అంతకుముందు 13,14 తేదీలలో వార్షికోత్సవ సందర్భంగా రెండు రోజులు సువార్త కూడికలు ఏర్పాటు చేశారు. మందిరములో విశ్వాసులు ,క్రైస్తవ బిడ్డలు సంఘస్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి కీర్తనలు పాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు ఆరాధించారు. సంఘ పెద్దలైన చర్చి డెలిగేట్ ఆల్టర్నేట్ డెలికేట్ పిసిసిలు మరియు దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడి క్రీస్తు లూథరన్ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వచ్చిన అతిథులను శాలవాలతో సంఘ పెద్దలు స్త్రీల సమాజం ఘనంగా సత్కరించారు. అనంతరం ముగింపు ప్రార్థన ఆశీర్వాదాలతో కార్యక్రమాన్ని ముగించారు వచ్చిన వారందరికీ ప్రేమతో విందు భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్లూరు యాకోబు, కొమ్ము రవికుమార్, దాసరి పెద్ద యాకోబు, పేరుపోగు కాంతారావు, దోరగొడ్ల అబ్రహం, అంకురి రాములు, త, పేరుపోగు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం,మే,16,2026

# సమస్యల పరిష్కార దిశగా మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి

- బివెంకటాపురం కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కార చర్యలు
- శానిటైజింగ్ సిబ్బందితో ప్రత్యేక పనులు




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు, మే 15**

ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో 28వ వార్డులో నెలకొన్న తీవ్రమైన డ్రైనేజీ సమస్యపై స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులు దృష్టికి, తీసుకుని వెళ్లిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేయడంతో గ్రామంలోని అక్షరాసులైన యువకులు ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.. మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు.

కాలనీలో చాలారోజులుగా మురుగునీరు సక్రమంగా వెళ్లకపోవడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపైకి రావడం, దుర్వాసన వ్యాపించడం, దోమలు అధికంగా పెరగడం వంటి సమస్యలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు తెలిపారు.

ఈ సమస్యను స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కమిషనర్ గంగిరెడ్డి స్పందించి సంబంధిత ఇంజినీరింగ్ శాఖ, పారిశుద్ధ్య శాఖ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు శానిటైజింగ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచే పనులు ప్రారంభించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను తొలగిస్తూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.

అలాగే దెబ్బతిన్న డ్రైనేజీ లైన్లను మరమ్మతు చేసే పనులను కూడా అధికారులు ప్రారంభించారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పనులను నిరంతరం కొనసాగించాలని కమిషనర్ గంగిరెడ్డి సూచించినట్లు అధికారులు తెలిపారు.

పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

డ్రైనేజీ సమస్య కారణంగా గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రస్తుతం మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించడంతో కొంత ఉపశమనం కలిగిందని స్థానిక కాలనీవాసులు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందించిన మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు.

అదేవిధంగా పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపడతామని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ప్రజలు కూడా పరిశుభ్రత పాటిస్తూ మురుగునీటి కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం సాధ్యమవుతుందని తెలిపారు.

# కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలి :సీపీఐ డిమాండ్



**పుల్లలచెరువు జనసముద్రం న్యూస్ 16 ,**

గ్రామీణ పేదల జీవనాధారంగా కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సీపీఐ మండల కార్యదర్శి జి.వి. గురునాథం డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల హక్కులను దెబ్బతీసే విధంగా తీసుకొస్తున్న విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, ఇప్పటివరకు అమల్లో ఉన్న పాత ఉపాధి హామీ చట్టాన్నే కొనసాగించాలని ఆయన కోరారు. శుక్రవారం పుల్లల చెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ఎంపీడీవో మరియదాసుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జి.వి. గురునాథం మాట్లాడుతూ, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ, ఆకలి కష్టాల నుంచి రక్షిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన అండగా నిలుస్తోందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి పేరు మార్పులు చేయడం మాత్రమే కాకుండా, అసలు చట్టంలోని హామీలను కూడా బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని జి జి రామ్ జి పేరుతో మార్చడం ద్వారా గ్రామీణ కార్మికుల భావోద్వేగాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పేద ప్రజల కోసం రూపొందించిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో నిధులు తగ్గించడం, పనిదినాలు కుదించడం, సాంకేతిక నిబంధనల పేరుతో కూలీలను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం ఎంతో అవసరమని, రైతు కూలీలు, నిరుపేద కుటుంబాలు ఈ పథకంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు. కూలీలు కష్టపడి పనిచేసిన తర్వాత కూడా వారాలకు వారాలు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేసి, కూలీలకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పని కోరిన ప్రతి కుటుంబానికి చట్టబద్ధంగా 100 రోజుల ఉపాధి కల్పించాలని, కూలీల హాజరు నమోదు, ఫోటో అప్‌లోడ్, సాంకేతిక ప్రక్రియల పేరుతో జరుగుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గ్రామీణ పేదల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణకంటి తిరుమలయ్య, దేశవత్తు మంత్రుల నాయక్, పార్టీ నాయకులు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు పోలీస్.. జి. కొత్తపల్లిలో 'పల్లె నిద్ర'తో భరోసా కల్పించిన అధికారులు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 15 ద్వారక తిరుమల ప్రతినిధి.**

ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు చట్టాలపై అవగాహన పెంచే లక్ష్యంతో ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు భీమడోలు ఇన్‌స్పెక్టర్ కృష్ణ మరియు ద్వారకా తిరుమల ఎస్ఐ టి.సుధీర్ తమ సిబ్బందితో కలిసి జి. కొత్తపల్లి గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలీస్ అధికారులు రాత్రంతా గ్రామస్థులతోనే గడిపి, వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం స్థానికుల్లో నమ్మకాన్ని, భద్రతా భావాన్ని రెట్టింపు చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఇన్‌స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాల పట్ల ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఏ విధమైన ఆపద కలిగినా వెంటనే 112 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మోసపోతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల సమాచారం కోసం 1972 కు కాల్ చేయాలని, వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు. వేసవి కాలంలో ప్రజలు ఇళ్ల బయట నిద్రించే అలవాటు ఉంటుందని, దీనిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సుధీర్ సూచించారు. విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలని, గ్రామంలోని ప్రతి వీధిలోనూ సి సి టి వి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. వేసవి సెలవుల్లో పిల్లలు ప్రమాదవశాత్తు చెరువులు, కాలువల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అధికారులు కోరారు.

పిల్లలు అసాంఘిక కార్యకలాపాలకు లేదా చెడు స్నేహాలకు లోనుకాకుండానిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. యువతను అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంచి, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు పల్లె నిద్రలో భాగంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా, క్రమశిక్షణను నేర్పుతాయని, యువత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని అధికారులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పోలీసుల చొరవను అభినందించారు.

# ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మకు పొంగళ్ళు



**దొనకొండ మే 15 జన సముద్రం :**

మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో వైశాఖ బహుళ త్రయోదశి శుక్రవారం పురస్కరించుకొని దొనకొండ శ్రీ ఆనందాశ్రమ ఉత్తర ద్వారం ప్రక్కగా వేంచేసియున్న శ్రీ కనుమ పోలేరమ్మ తల్లికి ఉదయం 5 గంటల నుండి పంచామృతలతో అభిషేకములు ప్రత్యేక అలంకరణలు అమ్మవారి అష్టోత్తర సామూహిక కుంకుమార్చనలు సోడసోపచార పూజలు చేసి పొంగలి నివేదన సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణిబాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేయగా భైరవానంద స్వామి అన్నదానం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు..
# 24, 25వ వార్డుల్లో జరిగిన పారిశుద్ధ్య పనులు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 15:**

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 24, 25 వ వార్డులలో పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తోపాటు మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, 24వ వార్డు ఇన్చార్జి కోమటి వీరు, 53వ బూత్ ఇంచార్జ్ దొడ్డా చంద్రశేఖర్ పర్యవేక్షణలో డ్రైనేజీ పనులు, వ్యర్థాల క్లీనింగ్, తాగునీటి సమస్యలను దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించడం జరిగింది.

# మాచర్ల లో పేకాట స్థావరం పై పోలీసులు దాడి, 7గురు అరెస్ట్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 15;**

మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీ లో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై బుధవారం పోలీసులు మెరుపు దాడి చేశారు. పట్టణ సిఐ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన దాడిలో ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 13,200 రూపాయలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందుతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.



# ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు ఎంపికైన జయమణికంఠ నాయుడు

**జనసముద్రంన్యూస్ స్టాఫ్ అమడుగురు 15/ 5/ 2026**

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్యసాయి జిల్లా అమడగూరు మండలం గాజులపల్లి గ్రామం వద్ద వెలసిన మోడల్ కాలేజీ విద్యార్థి పచ్చార్ల జయమణికంఠనాయుడు 119 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ కే.శిరీష బాయి శుక్రవారం తెలిపారు. ఓడిచెరువు మండలం,తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పచ్చార్ల జయమణికంఠ నాయుడు (అమడగూరు మండలంలో) 2025-26 మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చెందినవారని,ఏప్రిల్ 24 నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్షలో విద్యార్థి పచ్చార్ల జయమణికంఠ నాయుడు 119 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు.విద్యార్థి పచ్చార్ల జయమణికంఠ నాయుడు ఏపీ రెసిడెన్షియల్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందుతున్న సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష బాయి మోడల్ స్కూల్ & కాలేజీ అధ్యాపక బృందం,సహచర విద్యార్థులతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థి తల్లిదండ్రులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, పార్వతి దంపతులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు జరిగిన అభినందన సభ




**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 15;**

నరసరావుపేటలో కపిలవాయి విజయకుమార్ లక్ష్మీ కళ్యాణ మండపంలో శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా:చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 600 మార్కులకు 550 పైన మార్కులు సాధించిన 82 మంది విద్యార్థులను సత్కరించటం జరిగింది. కార్యక్రమానికి పల్నాడు జిల్లా డీఈఓ రామారావు అధ్యక్షత వహించారు. డా:ఏ.యస్.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఒక అతిథి గా పాల్గొని ప్రసంగించారు. పిల్లలను దీవించారు.

ఉపాధ్యాయులను అభినందించారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎంపీ శ్రీ శ్రీకృష్ణదేవరాయలు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాలయ సంస్థ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు,మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా,బీజేపీ నాయకులు రాము, విద్యాసంస్థల అధినేత శేషగిరి,మానికొండ లక్ష్మి, ఎన్టీఏ, ఎస్టీయూ, ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు. కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

# నేత్రపర్వంగా శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి గ్రామోత్సవం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన, క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి మాస శివరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన స్వామివారి గ్రామోత్సవం భక్తులకు నేత్రపర్వంగా నిలిచింది. ఉత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను నంది వాహనంపై కొలువు తీర్చారు. అనంతరం స్వామివార్లకు వివిధ రకాల నూతన వస్త్రాలు, విశేష పుష్ప మాలలతో నయనానందకరంగా అలంకరించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి, వేద మంత్రోచ్చారణల నడుమ గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

క్షేత్ర పురవీధుల్లో నిర్వహించిన స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. మంగళవాయిద్యాలు, భక్తుల 'హరహర మహాదేవ' శివనామ స్మరణలతో ద్వారకాతిరుమల పురవీధులు మారుమోగాయి. ముందుగా ఉదయం గర్భాలయంలో కొలువై ఉన్న స్వామివారికి అర్చకులు శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా క్షేత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram